# ఐయామ్ సారీ

— చందు సుబ్బారావు

"ఉత్త ఆడపిల్లలా మాట్లాడుతున్నావ్"

"అవును. ఆడదాన్నే. నేనే కాదు. మీరనుకునే పాశ్వర్డు లేడీసుకూడా ఉత్త ఆడవాళ్ళే అని మరీ చెబుతున్నాను."

"అయితే యిపు డేమంటావ్."

నిర్మల కళ్ళెత్తి చూసి "ఆరతికి శెలవల్లో గ్రీటింగ్ వెయ్యటం తప్పంటాను."

"సినికల్‌లా మాట్లాడకు. అందరిలాగే తనకూ వేశాను. అనసూయకు వెయ్యలేదా – వేణికి వెయ్యలేదా?"

"అందరి సంగతి వేరండీ బాబు. ఆరతి అందరిలాంటి పిల్ల కాదు. తనకు మగవాళ్ళను పడగొట్ట గలనన్న కాంప్లెక్సు ఎక్కువ. అలాగని ఎవర్నీ అభిమానించదు. కనీసం గౌరవంగా కూడా చూడదు. ఇలా గ్రీటింగులు వేసి కాళ్ళు జారినవాళ్ళు ఇప్పటికి వందమంది."

"షటప్. నీ మాత్రం మానసిక విశ్లేషణ నాకూ వుంది. గ్రీటింగ్‌లకూ కాలు జారడానికీ చాలా తేడా వుంది."

"అయినా మీరు పెళ్ళయినవాళ్ళు మీకీ.."

"అదేమాట అనొద్దు అంటున్నాను. పెళ్ళికీ వీటికీ సంబంధ మేమిటి? నేనేమన్నా ప్రేమిస్తున్నానా?"

"అలాంటప్పుడు...."

"నీ మాటలు వినదల్చుకోలేదు."

నిర్మల ఆగిపోలేదు కాని సంభాషణ ఆగిపోయింది. ఆరతికి గ్రీటింగ్ వెయ్యటం తప్పని ఒప్పించాలన్న ఆమె భావం. వాదనతో గాక అధికారంతో కొట్టివెయ్యటం నా కపుడు అవసరమయ్యింది.

నిర్మలింకా మాట్లాడాలను కుంటుండగా వేణి వచ్చి.

"నిర్మలా పత్రికియ్యవూ" అంది. నావంక చూసి "హల్లో ఎప్పుడొచ్చారు?" పలకరించింది వేణి

"ఉదయమండీ"

"ఎలావుంది రీసెర్చి?"

"అవనంటుంది" అందుకుంది నిర్మల వ్యంగ్యంగా. రెండు రకాలుగా నేను బలవంతపు నవ్వు తెచ్చుకోవాల్సి వచ్చింది.

"మా నిర్మల కోసమన్నా మీరు త్వరగా పూర్తిచెయ్యాలి మీరిసెర్చి" అంటూ పత్రిక తీసుకుని వెళ్ళిపోయింది వేణి

ఆరతి గ్రీటింగ్‌కు రిప్లయి వెయ్యలేదు.

ఆరోజు కాలేజీనుండి తిరిగొచ్చిన నిర్మల—

"చూశారా మీ బాగోతం గుంటూరు సగం తెలిసిందట" అంది బటలయినా మార్పు లేకుండా.

"ఇందులో బాగోత మేముంది?"

"లేదా—నిర్మల మొగుడు ఆరతికి గ్రీటింగ్ వేసాడట. తను రిప్లయి వెయ్యలేదట — చూసారా యీ వింతని మాకాలేజి స్టాఫంతా చెప్పుకుంటున్నారు.

"చెప్పుకోనీ—"

"చెప్పుకుంటే మీకేం లేదన్నమాట. అంత గౌరవం మీమీదుంటే తిరిగెందుకు వెయ్యలేదు."

"వెయ్యటం వెయ్యకపోవటం తనిష్టం"

"హుం—పైగా లక్ష్మి మొగుడికి, కామేశ్వరి మొగుడికి తనేముందుగా పంపిందట—"

నాకు కొంచెం షాక్ తగిలినట్లయింది.

"ఇప్పుడయినా అర్థమయిందా—. మీ మీ

దున్న అభిప్రాయం"

నా వాదన ఓడిపోయేటట్లుందేసరికి తాత్వీకరించటం మొదలెట్టాను.

"చూడు నిర్మలా! మనస్సు యిష్టమయినది చెయ్యమంటుంది. అది తప్పు కాదనుకున్నప్పుడు ప్రేరేపణ ఎక్కువవుతుంది. ఉయ్ లైక్ పీపుల్! వారికి మనిషంతో సంబంధం లేకపోతే పోనీ ...." మేధావిలా మాట్లాడాను

"ఉయ్ అనకండి .... ఐ అనండి."

"అంటే నివ్వెప్పుడూ, ఎవరిన్నీ లైక్ చెయ్యవా?"

"చేస్తాను. అవి అపార్థాలకు అనవసరంగా దారితీయకుండా వుంటే ...."

"ఇందులో అపార్థాలకేముంది?"

"ఉంది. మీకు తెల్సిన వాళ్ళెందరో వుంటే ఆరతికి ప్రత్యేకంగా ఎందుకు పంపాలి? ఆరతి సెంపులకు వెళ్ళేప్పుడు కూడా మీ ప్రవర్తన వింతగా తోచింది. అది అందరూ గమనించారు ఆ విషయం మీరూ ఒప్పుకున్నారు. అదేమంటే ఆ రోజు "ఐ లైక్ హర్!" అన్నారు. ఆ తర్వాత ...."

"సర్లే నువ్వు కాఫీ తాను" అని సంభాషణ మార్చాను.

అమ్మ కాఫీ కప్పు అందించింది. ప్రక్కవాటా కామేశ్వరి, వాళ్ళాయనా సినిమాకు బయలేరారు

"నిర్మలా! సినిమా కొస్తారా .... మీ శ్రీవారు కూడా వున్నారు గదా?" వెళుతూ అడిగింది కామేశ్వరి.

"లేదండి .... మనస్సేం బాగోలేదు." అంది నిర్మల. వెళ్ళిపోయారు వాళ్ళు. మా యిద్దరి వంకా చూస్తూ....!

"ఒంట్లో బాగోలేదనాలి కాని, మనస్సేం బాగోలేదంటారా" నా ప్రశ్న.

"ఏది బాగున్నా, మీకేం పర్వాలేదుగా." నాకు చాలా కోపమొచ్చింది.

"ఇది యటే లా మాట్లాడకు.... ఇంతంత చదువులు చదివిందుకేనా - ఆడ పిల్లలు హక్కులు అంటూ మాట్లాడతారే - సంఘం సమానత్వం అంటారే...."

"బాబూ ఆ చర్చలు వేరు. మా ఆడవాళ్ళ

## రికార్డు

పుచ్చకాయ తింటూ గింజల్ని ఎంతదూరం ఉమ్మివేయగలరు అన్నదాని పై పెన్సిల్వేనియాలో ఈమధ్య ప్రపంచ పోటీ జరిగిందట. ఇందులో 314 మంది పాల్గొన్నారట. బార్క్ బాయిడ్ అన్నవ్యక్తి పుచ్చకాయ గింజని 16.6 మీటర్ల దూరం ఉమ్మివేసి ప్రపంచ రికార్డు స్థాపించాట్ట.

## దొంగ అద్దాలు

న్యూయార్క్‌లో షాపుల్లోకి కొనేవాళ్ళలా వెళ్ళి వస్తువులు దొంగిలించేవారి సంఖ్య పెరిగిపోవడంతో షాపు యజమానులు రెండుపక్కలా కనిపించే అద్దాలు బిగిస్తున్నారట. రెడీమేడ్ బట్టలషాపుల్లో బట్టలు మార్చుకునే గదులకి ఈ అద్దాలు బిగిస్తున్నారం. దీనివల్ల దొంగతనాల సంఖ్య తగ్గుతుందని వాళ్ళ భావం. కాని మరి గదిలో బట్టలు మార్చుకునేవారి సంగతో.

— సేకరణ: వసంత

పెరు. పత్రికల్లో సమాధానాలకు పడకింటి జీవితాలకు సంబంధంలేదు ఈ ఆడవాళ్ళెక్క డున్నా అంతే అంటున్నా. ఆ విషయం మీకూ తెల్సు...."

"నాకు తెల్సింది మీ ఆడ వాళ్ళు జన్మ జన్మలకీ పెరగరని. కావాలంటే రంగ నాయకమ్మను చదువు...."

"మీరూ చదవండి గోపీచంద్ ప్రఖ్యా తుని భార్య - అనే కథ - ఏం రాశాడో తెలుస్తుంది...."

"ఏం రాసాడే ?"

"ఉన్న పాళాన గ్రీటింగ్‌లు వేసే అభి మానాల అంతర్యం, మగవాడయినా చాలా బాగా వ్రాశాడు,

"రాసుండొచ్చు గాక. ఆడవాళ్ళయినా, మగవాళ్ళయినా యిష్ట పడటంలో తప్పు లేదంటాను. మనిషి మనిషిని ప్రేమించటం. ఐ మీన్ - అభిమానించటం అసహజ మయితే ఈ సృష్టి అబద్ధం.... ఈ కథలూ, కావ్యాలూ వ్యర్థం. ఈ తెలుగు సాహిత్యం యావత్తు తగలెయ్యాలి—"

"తెలుగు సాహిత్యం దాకా ఎందుకు లెండి - అందులో మీరు చదివింది చాలా తక్కువ—పైగా సాహిత్యమంతా అమ్మా యిల అభిమానాల మీదే లేదుగా — నిర్మల శ్లేషగా.

"నా హృదయం అబద్ధ మయితే ఈ ప్రపంచం అంతా అబద్ధం—" నాలో కొంత బాధ...."

"మీ హృదయం మంచిది కాదనలేదు. మీ ఆలోచన పొరపాటంటున్నాను." నిర్మల ఒకపట్టాన పట్టువిడవదు నామనస్సు వాదనకు తట్టుకోలేదు.

"నిర్మలా డోంట్ యూ బిలీవ్ మీ" అన్నాను కళ్ళనీళ్ళతో" నిర్మల కొంచెం మెత్తపడింది,

"ఐబిలీవ్ యూ —" "ఐ లైక్ యూ" అంది మీదవాలిపోయి. మెత్తగా తగిలిన శరీరం మరింతా దగ్గరకుచేర్చి వాద ప్రతి వాదాలు, లోకాలు మర్చిపోయేం.

* * *

ఆరతి అంత అందగత్తె కాదుగాని చలాకీ మనిషి. మంచి విగ్రహం, మాటకారి, చదు వరి, చలాన్నీ, లతనీ, బుచ్చిబాబుని, గోపీ చంద్ లైక్ చేస్తుంది. పురాణాన్ని "కోట్" చేస్తుంది రంగనాయకమ్మ నభిమానిస్తుంది.

"ఆరతి చాలా బాగా మాట్లాడుతుంది." అన్నప్పుడు నిర్మల, "మగపిల్లల ముందు. మేమూ మాట్లాడగలం కాని, మాట్లాడం" అంది సడన్ రిప్లయిస్తూ.

"సిల్లీగా మాట్లాడకు. తనమీద అభి ప్రాయం చెప్పాను కాని, నీతో పోల్చుకో మనలేదు."

"మరి అందరిమీద అలాంటి అభిప్రా యాలు చెప్పలేదేం."

"అర్థంలేని ప్రశ్న. మనస్సు నెవరు కది లేస్తే వాళ్ళనుగూర్చి మాట్లాడుతాం."

"ఓహో—ఆరతి మిమ్మల్ని కదిలించిం దన్నమాట." నిర్మలమీద చాలా చిన్న భావం కల్గింది ఆ క్షణంలో.

"స్టుపిడ్" అనుకుని మాట్లాడకుండా లేచి పోయాను, నేను చాలా ఉన్నతున్నన్న భావంతో.

* *

ఉన్నట్లుండి ఒకరోజున నిర్మలతో ఆరతి "ఏం నిర్మలక్కా — బావగారు సన్నగా వున్నారేం. ఏం ఉపయోగంలేదు నీ ఇష్టం" అంది నే వినడంలే దనుకుని. నాకు చాలా ఆసక్తి కలిగిం దామాటలు వినటం.

"ఏదో సరిపెట్టుకుంటాలే" అంది నిర్మల.

ఆరతి కలుపుగోలుతనం మీద చాలా మంచి నగిషీ. ఆమె నవ్వు మాటకోసారి నవ్వినట్లుంటుంది. పెద్దగా మాట్లాడుతుంది.

ఆరతి, నిర్మల, అనసూయా, కామే

(మిగతా 67 వ పేజీలో)

# ఐ యామ్ సారీ

(16 వ పేజీ తరువాయి)

శ్వరి. అలివేణి అంతా ఒక కాలేజీలో పనిచేయుటం వలన నాలుగిళ్ళ చావిడి లాంటి ఇంట్లో ఉంటున్నారు. ఆరతి, అలివేణుల కింకా పెళ్ళి కాలేదు. ఒక వాటాలో కలిసి వుంటున్నారు కామేశ్వరి మరొక వాటాలో అనసూయా, అత్రి మహాముని లింకో వాటాలో. అంతా ఒక్కింట్లో ఉన్నట్లుండేది. మంచికీ, మనస్సులకీ ఒకరు కొకరు తీసిపోరు. ఆరతంటే నిర్మల కిష్టం లేక పోలేదు ఆరతికి మనుషుల్ని ఒక పట్టు పట్టి అరటి తొక్కమీద వదిలే అలవాటూ లేక పోలేదు.

సనైనా తెలుగు సినిమాలో చవకబారు అభిమానాలు అపార్థాలు అర్థం చేసుకోపోలేదు కాని "రియాక్షన్" ఏక్షన్‌కు సమతూకంలో ఉండాలన్న నిర్మల వాదనను నే నంగీకరించను.

వాస్తవాన్ని సునిశితంగా వక్రీకరించటం ఆశయాల్లో భాగం కాదంటుంది నిర్మల. ప్రపంచంలో ఎన్నో దారుణాలు దుర్మార్గాలు చేస్తున్న మొగుళ్ళున్నారు వాళ్ళను చూసిన కళ్ళతో నన్ను చూడు. పురుషోత్తముడిలా కనిపిస్తా నంటాను నేను.

ఇంతా చేసి తిరిగి తిరిగి మా కాంట్రవర్సీ ఆడపిల్లల చుట్టూనే ఉంటుంది.

"నాకో అబ్బాయంటే యిష్టమంటే మీరూరుకోవచ్చు. కాని మీరు సినిమాకొస్తే గాని వెళ్ళను అని ఆయనతో అంటే మీకెలా వుంటుంది" అంది నిర్మల. నాకర్థమయింది.

నిర్మల ఆరతి సంగతే మాట్లాడుతుందని. నిన్న ఆరతి సినిమా కొస్తేగాని నేను వెళ్ళనన్నానన్న సంగతి మీదేనని. నిర్మల చెప్పిందానో నిజముందేమోనని పించింది. కాని అన్నింట్లోనూ అనివార్యంగ్గా ప్రతివాదన తీసుకురావల్సినంత ఘోరం నేనేంచేశానని? తను మగవాళ్ళతో మాట్లాడదా? పార్టీలకు వెళ్ళదా? కాలేజీలో మగలెక్చరర్లతోహస్కు కొట్టదా? మగలెక్చరర్ల కార్లలో అనేక సార్లొచ్చింది. వీటిన్నిటికీ అధికార ప్రతివాదనలు జరిపానా? యాంత్రికవిశ్లేషణ చేశానా?

నాది రైటన్న భావన నాకు ఆత్మవివేచన చేసుకున్న కొద్దీబలపడుతున్నట్లని పించింది.

ఏ ఆడపిల్ల విషయంలోమగవాడభిమానం ఏవిధంగా చూపినా దురాలోచన వుండి తీరుతుందంటుంది నిర్మల. మా వాదనలు ఎప్పుడూ రాజీకి రాలేదు.

* * *

ఆరోజె ఊరినుండొచ్చాను నిర్మల ఇంట్లోలేదు. ఆరతి నేను రావటం చూసి "బావగారూ అన్నం పెట్టమంటారా" అంటూ వచ్చింది.

"ఓఁ పెట్టు"మన్నాను.

"పెడుతూన్నప్పుడు, మరికొంత తినండి, ఇంకొంచెం...." అనటం "అబ్బెబ్బె వద్దు అంటుంటే" అని అభ్యంతరం చెప్పటం నాకు చాలా వింతగా తోచింది.

నిర్మల కాస్త ఆలస్యంగా వచ్చింది. ఆరతి - "నిర్మలక్కా, బావగారికి కొంచెం అన్నం ఎక్కువ తినిపించాను. తిన్నారు కూడా - ఇప్పుడు చెప్పండి బావగారూ, ఎవరుమంచివాళ్ళో నేనా, నిర్మలక్కా?" అంది.

"నువ్వే...." అని వూరుకున్నాను.

నిర్మల చిన్నబుచ్చుకుంది, కాని ఆరతి వంక చూసి నవ్వింది.

మామూలుగానే ఆ రాత్రి పడకగది అలకపాన్పు అయింది.

"నిర్మలచర్చకు ప్రారంభోత్సవంచేసింది.

"ఇందాక ఆరతి ఎవరు మంచోళ్ళు అన్నప్పుడు, నిర్మలే అంటారనుకొంది - ఏమవుతుంది?"

"ఏమవుతుంది? రసవిహీనమవుతుంది."

"అంటే పరాయమ్మాయిని మంచంటేనే బావుంటుందా?"

"తప్పకుండాను. నేనుగాక శ్రీ రామ

తమ్ముడు ఆ స్థితిలో వున్నా అదే మాటనే వాడు"

"అసంభవం" అంది నిర్మల.

"ఏమనే వాడంటావ్?"

"ఇద్దరూ అనుండేవాడు"

"అలా అయితే నేనూ అనేవాణ్ణినే."

"మీ రెండు కంటారు? కొత్తవాళ్ళను మెచ్చుకోవటంలో అందం, ఆనందం ఉంది. పాతవాళ్ళలో ఏముంది?"

"తిక్కగా మాట్లాడకు."

"చెప్పండి. అసలు ఆరతిని ఎందుకన్నం పెట్టమన్నారు....కాఫీ పోయలేకపోయారా?"

నిర్మల చెంప ఛెళ్ళుమంది. నిర్మల కళ్ళ నిండా నీళ్ళు పెట్టి మోకాళ్ళమీదకు వంగిపోయింది. నే చేసిన పనికి నాకే స్తంభించిపోయినంత పనయింది.

ఎందుకలా చేశానో ఆ క్షణంలో అర్థం కాలేదు రోజూ కంటేమించి నిర్మలేం తప్పు చేసిందో సహా బోధపడలేదు

బహుశా ఆవేశ మనస్సు తన కోర్కెను బలి పెట్టుకుంది. తన ఆవేదనను ఆనందంగా మార్చుకుంటుంది. ఇంక దాని కాలోచించే శక్తి కోల్పోయింది. స్వార్థం ముందుకు నడిపింది. ఆవేశం చేయి లేపింది.

నిర్మల మాట్లాడక పోవటం మరింత బాధనిపించింది. ఎన్ని గంటలు తర్కించినా బాధలేదు నేరం చేసినట్లుండేదికాదు. కాని ఆరోజెందుకో ప్రత్యభిప్రాయం ప్రబలంగా అణచాలనుకోవటం. బలహీనతకు చిహ్నమో, నేరానికి సాక్ష్యమో, అనుమానానికి ఆధారమో అనిపించింది.

* *

ఇది జరిగిన తర్వాత నిర్మల ఎప్పుడూ ఆరతి గురించి ప్రస్తావన తెచ్చేదికాదు. నవ్వుతూ కాలం గడిచిపోయే మధ్యలో ఆరతికి ట్రాన్స్‌ఫర్ వచ్చింది.

ఆ విషయం విన్నరోజు అన్నం సయించ లేదు నిర్మల అదేమనలేదు. తను ఫోంచేసి లేపింది.

నిద్రపట్టలేదు. నిర్మల నిద్రపోవట్లేదు. తను నిద్రపోయింది.

ఆదివారమయినా సినిమాకు వెళ్ళలేదు. నిర్మల రమ్మన లేదు

ఆరతిని బండెక్కించటానికి స్టేషన్‌కు వెళ్ళాం. నేను ఆరతి దగ్గరగా నడవటం, తన పెట్టె సర్ది రిక్షా లెక్కించటం, మిగతా వాళ్ళు మొగుళ్ళు దూరాన నిలబడటం నిర్మల గమనించకపోలేదు నేనేగమనించాను కదా!

చూస్తూ మిగతా వాళ్ళతో మాట్లాడుతున్నట్లు నటిస్తూంది. "ఎన్నో" స్మైయిల్డ్ చైల్డ్, కింద వదిలి వేయటం నాకు బాలా బాధనిపించింది అయినా ఆరతి ననుసరించటం మానలేను అన్నింటికంటె చిత్రం. ఆరతి నా విషయాన్ని స్వీకరించక పోవటం. పట్టనట్లు నటించటం తను మార్పు. ఎప్పటినుండి వచ్చిందో అప్పట్లో గ్రహించలేదు కా తర్వాత తర్వాత తెలిసింది. నిర్మలమీద చెయ్యి చేసుకోవటం నిప్పులా పాకిందని. ఆరోజునుంచి ఆరతి రిజర్వుడుగా వుంటుందని. అప్పటినుంచీ అడిగిందానికి సమాధానం చెబుతుందన్న సంగతి గ్రహించటానికి నామనస్సు తిరస్కరించింది ఇది ఆత్మవంచనని నా మెదడుకు తట్టకపోలేదు. ఆరతి సమక్షంలో యుక్తాయుక్తాల దృశ్యం కావటం యధేచ్ఛగా కొనసాగింది.

నిర్మల చాలా హుందాగావుండేదా మధ్య. రాత్రిళ్ళు దగ్గరగా చేరినా మనస్సు విప్పి మాట్లాడటంలేదు. ఇది అన్నింటికంటె కఠిన శిక్ష. మనస్సు లోకచోట శరీరం లోకచోట తిరిగే మగవాళ్ళకు ఇదితగిన ప్రాయశ్చిత్తమేమోకూడా

"నీ పెదవులు చాలా బావున్నాయే." అనంటే "ఆరతి వాటి కంటేనా?" అంటుం

దీస్తూ నవుకున్నాను. అంతే బావుణ్ణను కున్నాను.

"ఊహూ - నిజంగానా !" అని మాత్రం వూరుకుంది. అబద్ధంగా అంటున్నానేమో నని నాలో భయం కలిగించేటట్లుందా ప్రశ్న.

అలగటం ఎంత పెద్ద శిక్షో మహాత్మా గాంధీకి, తర్వాత నాకూ తెలుసు ననిపించిం దా క్షణంలో.

"మొన్న కొట్టాననా" అన్నాను ఆ ప్రస్తావన కదిలిస్తేనన్నా మారుతుందని.

నిర్మల పూర్తిగా ముఖం ప్రక్కకు త్రిప్పు కుంది. ఇంక ప్రసంగం కొనసాగించటానికి భయం వేసింది. నిర్మలా క్షణంలో పగ పట్టిన పాములా కనిపించింది. కాని "జట్టులో వున్నానుకదా, నీ యిష్టం" అన్నట్లు స్ఫురించింది పైకి.

నామీద నాకు చాలా అసహ్యం వేసింది. క్షమాపణ చెప్పుదా మనిపించింది. కాని ఇంకా మిగిలున్న అహం అడ్డొచ్చింది.

ఆరతికి తెలివితేటలు కూడా చాలా వున్నాయి, మా యిద్దరి మధ్య దెబ్బలాట ప్రసక్తి తనకు తెలియనట్లు చాలా గొప్పగా ప్రవర్తించేది. అయితే సంభాషణలో ఎక్కువ పాలు జోకులు, విట్లు, సరసాలు అక్కమీదకు మళ్ళించేది. ఇది వాస్తవమో, కేవలం ఊహో తెలుసుకోవటానికి ప్రయత్నించేంతలో ఆరతికి ట్రాన్స్ఫర్ వచ్చింది.

అంతా ప్లాట్ఫారం మీద నిలబడ్డారు. నేను కంపార్ట్మెంట్లో కెక్కి పెట్టెలు సర్ది పెట్టాను. క్రింద నిలబడి కిటికీలో నుంచి చూస్తున్న నిర్మల నన్నో పోర్టర్లా చూసింది. నేను మాత్రం జంకలేదు. నేను చెయ్యిదల్చుకుంది చేస్తున్నాను. నా ఆత్మ విశ్వాసం దెబ్బ తినదు అన్న అహంతో. ఆరతి ప్లాట్ఫారం వేపు కొంగి వాళ్ళతో మాట్లాడుతోంది.

విజిల్ కొట్టారు. ఆరతి నా వంక చూసి "ఇంక దిగండి" అన్నట్లు నవ్వింది.

"అవును నీ పెట్టెలోనుండి జీవితంలోకి దిగిపోతున్నాను" అన్నట్లుముఖం పెట్టాను. నా కళ్ళల్లో కదుల్తున్న ఫేర్ వెల్ లుక్స్ తను గ్రహించిందో లేదో నని.

బండి కదిలింది. రెండడుగులు వేసిడిగాను ప్లాట్ఫాంమీద నిలబడి స్థిరంగా చేతులూపు తున్నారు వాళ్ళు, మూమెంటులో డిగి, క్రింద పడబోయి నిలదొక్కుకున్నాను నేను. వ్యత్యాసం కూడా గమనించుంటారు కాబోలు.

ఆరతివేపు చూసి అంతా చేతులూపారు. నేనే ఎక్కువగా "వేవ్" చేసాను. ఆరతి ఎవరివేపు చూస్తుందో తెలియటంలేదు బండి సాగిపోయింది.

ఇది జరిగిన ఆరేడు నెల్లవరకూ ఆరతి సంగతులేం తెలియలేదు.

ఉన్నట్లుండి మొన్న ఆరతికి గోపితో పెళ్ళని శుభలేఖలు వచ్చాయి.

అనసూయకు, కామేశ్వరికీ, లక్ష్మికీ మిస్టర్ అండ్ మిసెస్ అని వచ్చాయి. నిర్మల కార్డు మాత్రం "మిసెస్ నిర్మల" అని వచ్చింది.

నాకు ప్రపంచంలో రాజ్యాలు పోగొట్టుకున్నా, రాణిని పరిత్యజించినా, ప్రాణం పోయినా మనిషి కింత బాధ లేదనిపించింది. అవమానం మనసున్న మనిషికి చాలా నిశితమైన గాయం అని తెలిసింది. నిర్మల ముఖం చూడలేకపోయాను.

అందరూ నా వంకే చూస్తున్నట్లు కూడా నాకు తెలిసిపోయింది. అపాత్రోచిత దానం చేసానో. అయోమయంలో గుడ్డివాణ్ణయ్యానో; అమ్మాయని భ్రమ పడ్డానో; ఆడపిల్ల మనస్సు గ్రహించలేక అంచనా తప్పు పడ్డానో....;;

నిర్మలతో సహా అంతా పెళ్ళికి బయలు దేరారు. లోపల గదిలో పడుకున్న నన్ను చూసీచూడనట్లు నిర్మల డ్రెస్ చేసుకుని బయటకు వెళ్ళింది. అందరూ రిక్షా లెక్కుతున్నారు.

లోపల నాకు ఏడుపొచ్చింది. "ఐ యామ్ సారీ" అని భోరున ఏడ్చినా వింటానికెవరూ అక్కడ లేరు.

★